## ఆర్థిక సహాయం అందజేత



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 29:**రామన్నపేట(మం) వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబెర్ కందాల అండాలు అనారోగ్యంతో మరణించారు. ఆమె మృతదేహానికి పూలమాల వేసి ఆది జాంబ యువజన సంఘం అధ్యక్షులు సండ్ల లింగయ్య నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల నిమిత్తం సంఘం తరఫున రూ.3000 ఆర్థిక సాయం అందజేశారు. చిత్తూరు నాగేష్ ఎర్రోళ్ల నరసింహ గునీ లింగయ్య జింక సాయిలు జింక లింగయ్య తలారి నరసింహ కోరబోయిన నరసింహ తలారి శేఖర్ చేగురి ముత్తయ్య కందాల కేశవులు జింక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు

### - నకిరేకంటే నరేష్ బిఎస్పీ మండల అధ్యక్షులు రామన్నపేట



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 29:** ఈరోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ 100 గా మార్చాలని ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడడం చాలా హర్షించదగ్గ విషయమని గత ప్రభుత్వంలో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తున్నట్టు ఫోటోలకు ఫోజులిచ్చిన నాటి ప్రజా ప్రతినిధులు నాడు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఈ ప్రాంత ప్రజలను మోసం చేసినారు నేటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధికి ఆటంకంగా ఉండకూడదు అని తెలిపినారు.

## వెల్లంకి గ్రామంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

### - తిమ్మాపురం మహేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ వెల్లంకి







**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 29:** రామన్నపేట మండలం ఎల్లంకి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగినది అనంతరం మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 140 సంవత్సరాలు నేటికీ పూర్తి చేసుకోవడం చాలా గొప్ప విషయమని తెలిపినారు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపినారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంజి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నట్టల నివారణపై వెటర్నరీ డ్రైవ్

- గంగన్నగూడలో గోర్లు మేకలకు నట్టల నివారణ కార్యక్రమం
- ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డి





**తొలి అక్షరం/కొందుర్గు, డిసెంబర్ 29:** కొందుర్గు మండల లోని గంగన్నగూడ గ్రామంలో వెటర్నరీ డాక్టర్ పసుపు మాధవి ఆధ్వర్యంలో గోర్లు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వర్షాకాలానంతరం పశువుల్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం అనంతరం గోర్లు, మేకలకు నట్టల నివారణ చర్యలు చేపట్టడం ఎంతో అవసరమని అన్నారు. ఈ సమయంలో గోర్లు%–%మేకలకు వివిధ రకాల రోగాలు సోకే అవకాశాలు అధికంగా ఉంటాయని, అలాంటి పరిస్థితుల్లో నివారణ చర్యల ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత రైతులకు అవగాహన కల్పిస్తూ, పశుసంపద ఆరోగ్యంగా ఉండేలా వెటర్నరీ శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమాలు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ మాధవిని అభినందిస్తూ, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె హనుమంత్, తూర్పు కృష్ణా రెడ్డి, నర్సింలు, భూపాల్ రెడ్డి, పవన్ కళ్యాణ్, యాదగిరి, సాయన్న, అంతయ్య, రామస్వామి, జంగయ్య గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 2012 - 2013 పదవ తరగతి బాల్య మిత్రులు సర్పంచ్ ఉపసర్పంచ్‌కు ఘన సన్మాన కార్యక్రమం

### - రెడ్ల వాడ పదవ తరగతి విద్యార్థులు



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని రెడ్లవాడ గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ దగ్గు సంతోష్ (గాంధీ) ని మరియు ఉప సర్పంచ్ మేకల ప్రవీణ్ కి మర్యాదపూర్వకంగా మరియు ఉపసర్పంచ్ మేకల ప్రవీణ్ స్నేహితులు 2012 2013 పదవ తరగతి విద్యార్థులు అందరూ కలిసి సన్మానం చేయడం జరిగింది. అలాగే మా తోటి విద్యార్థి ఒక గ్రామానికి ఉప సర్పంచ్ ఎన్నుకోబడిన అందుకు చాలా సంతోషంగా ఉందని, తోటి స్నేహితులు సంతోషం పడ్డారు. ఈ కార్యక్రమంలో బాసని నాగరాజు, మేకల ప్రవీణ్ .జిల్లా రాజశేఖర్. భుక్య నరేష్, ప్రశాంత్ విద్యాసాగర్ .దయాకర్ .రంజిత్ రవి .సాయి .సుమన్ లు వివిధ బంధుమిత్రులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటిన బుడోఖాన్ కరాటే విద్యార్థులు

- గోవాలో జరిగిన సౌత్ ఏషియా కరాటే ఛాంపియన్షిప్
- చాంపియన్షిప్‌లో పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన మాస్టర్ సాయినాథ్ యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 29:** మూడవ సౌత్ ఏషియా కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలు గోవాలోని మనోహర్ పరికార్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణానికి చెందిన యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచి వివిధ కేటగిరీలో బహుమతులను అందుకోవడం జరిగింది. కటాస్ మరియు కుమ్మిటి వెప్పెన్ మొదలైన ఈవెంట్లో పాల్గొన్నారు. కటాస్ విభాగంలో రోహన్ కాంస్య పథకం మరియు కుమ్మితే లో బంగారు పతకం, పూజిత్ సాయి కటాస్ లో బంగారు పతకం కుమ్మితేలో వెండి పతకం, మరియు బద్రి నారాయణ కటాస్ లో బంగారు పతకం కుమ్మితే లో వెండి పతకం, సురేష్ కుమార్ కటాస్ లో బంగారు కుమ్మితే లో వెండి పతకం సాధించారు. పథకాలను సాధించిన విద్యార్థులను ఆర్గనైజర్ వినీత్ ఆధ్వర్యంలో పథకాలను అందజేయడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ మరియు సీనియర్ కరాటే మాస్టర్ నరేందర్ నాయక్, ఉత్తేజ్ యాదవ్, గోపి నాయక్, వినయ్, పీరు తదితరులు అభినందించారు.



## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2025, రాష్ట్రస్థాయిలో మడిపల్లి భూక్య సుమన్‌కు అవార్డు







**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మడిపల్లి గ్రామానికి చెందిన భూక్య సుమన్ తెలంగాణ లో ఉన్న యువ డైరెక్టర్ల సృజనాత్మక ప్రతిభను గుర్తించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2025 లో రాష్ట్ర స్థాయి లో 500 మంది ఫిలిం డైరెక్టర్లు పోటీపడిన షార్ట్ ఫిలిం పోటీల్లో మన నెక్కొండ మండలం మన ఊరు మడిపల్లి కి చెందిన యువ డైరెక్టర్ భూక్యా సుమన్ నిర్మించిన "ప్రమీల" అనే షార్ట్ ఫిలిం 4 వ స్థానంలో నిలిచి రాష్ట్ర సినిమా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రముఖ డైరెక్టర్ హరీష్ శంకర్, నిర్మాత దిల్ రాజు ల చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు.మీరు మరింత ముందుకు సాగాలని, మన ఊరు, ప్రాంత పేరును మరింత ముందుకు తీసుకెళ్లాలని, మా ప్రోత్సాహం ప్రతి క్షణం ఉంటుందని తెలియచేస్తూ. మీ తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్.

## ఘనంగా నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌కి సన్మానం

- నెక్కొండ మండల మేరు సంఘ సభ్యులు.





**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల హరిప్రసాద్, 842ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందిన సందర్భంగా వారికీ నెక్కొండ మండల మేరు సంఘ సభ్యులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నెక్కొండ మండల మేరు సంఘ అధ్యక్షులు కీర్తి వెంకటేశ్వర్లు, కార్యదర్శి కొత్తకొండ గణేష్, మేరు సంఘ సభ్యులు పెండ్యాల అరుణ, కీర్తి పద్మ, కీర్తి మాధురి, గట్ల వెంకటేశ్వర్లు, సంగ సారయ్య, గూడూరు సాంబమూర్తి, సంగ లక్ష్మణ్, పెండ్యాల సత్యం, రామగిరి లక్ష్మయ్య, పెండ్యాల బ్రహ్మానందం, పెండ్యాల పెరుమాండ్లు, పెండ్యాల సదానందం, కీర్తి నిత్యానందం, గట్ల రమేష్, సంగ వెంకటేశ్వర్లు( ఎస్ ఎన్ ఐ హాస్పిటల్ ), కీర్తి వెంకటేశ్వర్లు, గట్ల రాము, పెండ్యాల వెంకటేశ్వర్లు, పెండ్యాల వేణుగోపాల్, కీర్తి రామనర్సయ్య, పెండ్యాల కుమారస్వామి, గట్ల లక్ష్మణ్, మరియు నెక్కొండ పట్టణ మేరు సంఘ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, కార్యదర్శి రామగిరి సతీష్, కోశాధికారి గట్ల వరుణ్, నిర్వహణ కార్యదర్శులు కీర్తి మోహన్, కీర్తి అనిల్, సంగ రాజేష్, గట్ల రంజిత్, కీర్తి రవి, పెండ్యాల సాయి, పెండ్యాల శ్రీకాంత్, కులస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిని కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ గారు , ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్ ఈ సందర్భంగా నెక్కొండ మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ గారు మాట్లాడుతూ ప్రతి మహిళకు చీరలు అందిస్తామని ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు ప్రతి ఒక్కరు సున్నా వడ్డీ రుణాలు వినియోగించుకోవాలని మహిళలను కోటిశ్వరులుగా చేయడమే ప్రభుత్వం లక్ష్యమని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, వార్డు సభ్యులు రామారపు శిరీష రాము మహ్మద్ అమీర్, నాలుగు వివో సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు వివో ఏ లు మహిళ సంఘ సభ్యులు, లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.

